




నేడు దీపావళి



- దీపకాంతులతో లోగిళ్ల ముస్తాబు
- లక్ష్మీపూజలకు ఏర్పాట్లు
- రంగురంగుల పూలు, మామిడి తోరణాలతో అలంకరణ

దీపావళి అంటే దీపాల వరుస. పటాకులు మోతలు.. కాకరపూల కాంతులు.. భూచక్రాల వెలుగులు.. చిచ్చుబుడ్ల జిలుగులు..పసందైన పిండివంటలే కాదు.. అల్లరి పిల్లలు.. పిల్లల్లా మారే పెద్దలు.. కేరింతలు.. తుళ్లింతలు కలిసిన పండుగ. వెలుగుపూల వేడుక. చీకట్లను పారదోలి వెలుగులను నింపే దివ్వెల పండుగ. దీపావళికి అంతా సిద్ధమైంది.



నస్పూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ నిర్వహణకు జిల్లా వాసులు సిద్ధమైయ్యారు. పూజా సామగ్రి కొనుగోళ్ల సందడితో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సందడి వాతా వరణం నెలకొంది. దీపావళి పండుగ దీపాల వెలుగులు, టపాసుల మోతలు, భక్తి శ్రద్ధలతో పూజలు, నోరూరించే స్వీట్లు, పిండి వంటలు, ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండగ దీపా వళి. ధన త్రయోదశితో మొదలై నరక చతుర్ధశి, దీపావళి, బలి పాద్యమి, చివర ఐదో రోజు భగినీ హస్త భోజనంతో ముగుస్తుం ది. సంస్కృతి సంప్రదాయాలతో భక్తి శ్రద్ధలతో వెలిగించే దీపాల వెలుగుల దీపావళి మిలమిల కాంతులు...ఈ నెల 31న గురువారం దీపావళి పర్వదినం సందర్భంగా...

దీపజ్యోతిని..

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూ పంగా, మనో వికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సం పత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళా మణులందరూ ఆశ్వయుజ బహుళ చతుర్ధశి నుంచి కార్తీక మాస మంతా సద్యాసమయంలో మట్టి ప్రమిధలో దీపాలను వెలిగి స్తారు. చివరకు దీపాలను ముత్తా యిదవులు పుణ్యనది స్నానాలను ఆచరించి జీవనదుల్లో దీపాలను వదులు తారు. ఇది సౌభాగ్యానికి, సౌశీల్యా నికి, సౌజన్యానికి ప్రతికగా భావి స్తారు. పైగా ఈ దీపావళి శరదృతువులో రావడం విశే షమని చెబుతుంటారు. మనోనిచ్చాయం, సుఖ శాంతులకు అనువైన కాలం, దీపాల పండుగ దీపావళి రోజు మహాలక్ష్మి పూజ జరుపుకోవడా నికి విశిష్టత కలిగి ఉన్నది. మహ ర్షులకు మోక్షలక్ష్మి రూపంగా, విజయాన్ని కోరే వారికి విజయలక్ష్మి గా, విద్యార్థులు ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, అన్ని వరాలు నెరవేర్చే వరలక్ష్మిగా దీపావళి రోజున మహాలక్ష్మీని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

పండుగ రోజున..

దీపావళి రోజున వ్యాపారులు కొత్త ఖాతలను తెరవడం, ఇళ్ళలో, వ్యాపార కేంద్రాల్లో, కార్యాల యాల్లో లక్ష్మీదేవి పూజలను నిర్వహించారు. వ్రతాలను చేసే వారు కేదారీశ్వర నోము, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరిస్తారు. ఆయా ప్రాంతాలల్లో దీపావళి లక్ష్మీదేవి పూజలు అక్కడి పద్ధతులను ఆధారంగా నిర్వహిస్తారు. ఆనందోత్సవాల మధ్య లక్ష్మీదేవి పూజలను నిర్వ హించి స్వీట్లను పంపిణీ చేయడం, కొత్తగా పెళ్లయిన జంటను పండుగకు అత్తాగారింటికి తీసుకువచ్చి కొత్తబట్టలను, కానుకలను ఇవ్వ డం ఆనవాయితీగా వస్తోంది. కాగా లంకలో రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమే తంగా అయోధ్యకు తిరిగి వచ్చిన వేల కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెబుతోంది. చీకటి పారద్రోలుతూ వెలుగును తెచ్చే పండగగ విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ కోసం ప్రజలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

అభినవ పోతన వానమామలై

- నేడు వరదాచార్యుల వర్ధంతి



చెన్నూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): వానమామలై వరదాచార్యులు తెలుగు సాహితి క్షేత్రాన్ని సుసంపన్నం చేసిన కవి. అభినవ పోతనగా పేరు గాంచిన సాహితి మూర్తి. గురువారం (అక్టోబరు 31) వరదాచార్యుల వర్ధం తి. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం.. వరదాచార్యులు వరం గల్ జిల్లా మడికొండలో బక్కయ్యశాస్త్రి-సీతాంబ దంప తులకు జన్మించారు. ఆయన పుట్టింది మడికొండలోనే అయి నా వివాహానంతరం వారి నివా సం మంచిర్యాల జిల్లాలోని చెన్నూరుకు మారింది. ఏడో తర గతి వరకు మాత్రమే విద్య నభ్యసించిన ఆయన తర్కము, వేదాంతం, యాకరణ ముల గురించి పెద్దన్నయ్య వెంకటాచార్యుల వద్ద నేర్చుకు న్నారు. వరదన్నకు కాళోజీ రంగారావు శ్రీ రామ తారక మంత్రం, మేనమామ గోపాలచార్యులు రాజేశ్వరి మంత్రోపదేశం జరిగింది.

సాహితి ప్రస్థానం...

వరదాచార్యులు తన 13వ ఏటనే సాహితి ప్రస్థానం ప్రారంభించారు. మొత్తం 60కిపైగా గ్రంథాలు రచించారు. చదివింది ఏడో తరగతి వరకే అయినా సంస్కృతాంధ్ర సాహిత్యం, తార్కికం, వేదాంతం, వ్యాకరణాలను అభ్య సించారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ, ద్రవిడం, మరాఠి, ఇంగ్లీషు భాషల్లో పట్టు సాధించారు. హరికథా గానంలోనూ ప్రవీణ్యం సంపాదించారు. పోతన చరితను రచించి అభినవ పోతనగా వావమామలై గుర్తింపు పొందారు. వరదాచార్యులు పొందిన బిరుదులు, సత్కారా లకు లెక్కలేదు. వరదాచార్యులు తీవ్ర అనారోగ్యంతో ఆత్మీయులను సైతం గుర్తు పట్టలేని దుర్భర స్థితిలో 1984 అక్టోబరు 31న తుది శ్వాస విడిచారు.


వరదాచార్యులు రచించిన పుస్తకాలు

మంచిర్యాల జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

మార్కెటింగ్ శాఖ వాట్సాప్ బాట్ నెంబర్ 8897281111 ద్వారా పత్తి సాగు వివరములు

కార్యదర్శి
రామాంజనేయులు
వ్యవసాయ మార్కెట్ కమిటీ, చెన్నూర్

ఇట్లు
షాబుద్దీన్
జిల్లా మార్కెటింగ్ శాఖ, మంచిర్యాల

విద్యుదాఘాతంతో యువకుడి మృతి


సాయిహిమాన్స్ (ఫైల్)

బెల్లంపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైల్వే కాలనీకి చెందిన సబ్బని సాయిహిమాన్స్ (30) బుధవారం ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయిహిమాన్స్ దీపావళి పండగ నేపథ్యంలో తన ఇంటికి విద్యుత్ బల్బులు అమర్చే సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ సరఫరా జరిగి ఒక్కసారిగా కింద పడ్డాడు. కుటుంబీకులు వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడు రైల్వే శాఖలో జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): మండంలోని బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరి మనీషాలపై దాడి కేసు నమోదు చేసినట్లు తాళ్లగురిజాల రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన కచ్చు రాజ్‌కుమార్‌తో మనీషాకు వివాహం జరిగింది. ఆరు నెలల క్రితం భార్య భర్తలు గొడవల కారనంగా అదే గ్రామంలో ఉన్నతల్లి రాజేశ్వరి ఇంట్లో మనీషా ఉంటుంది. బుధవారం ఉదయం వారి కూతురు సాహన్ని రాజ్‌కుమార్ వద్దకు రాగా భార్య మనీషా అత్త రాజేశ్వరి కలిసి రాజ్‌కుమార్‌తో పాటు ఆయన తల్లిని తిట్టడంతో పాటు బండరాయితో దాడి చేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

జైనూర్, అక్టోబరు30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడామామడ గ్రామానికి చెందిన మరుస్కోల జ్ఞానేశ్వర్(24) ఇంట్లో పురుగుమందు తాగి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు జైనూర్ ఎస్ఐ సాగర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. జ్ఞానే శ్వర్ తండ్రి గంగారాం గుస్సాడి సంబరాల నిమిత్తం సోనాపూర్‌కు వెళ్లాడు. వెళ్లేప్పుడు తన ఇద్దరు కుమారులను చేనులోకి మేకల కాపరిగా వెళ్లాలని సూచించాడు. దీంతో అన్నదమ్ములిద్దరు మేకల్ని మేపడానికి నువ్వు వెళ్లు అంటే నువ్వు వెళ్లు అని గొడవపడ్డారు. ఈ క్రమంలో జ్ఞానేశ్వర్ మనస్థాపం చెంది ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పదిమందిపై కేసు నమోదు

వాంకిడి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): లారీ డ్రైవర్లను బెదిరించి, దుర్భాషలాడిన 10మందిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి ఆర్టీఏ చెక్ పోస్టు వద్ద కాగజ్‌నగర్‌కు చెందిన 10మంది లారీ ఓనర్లు గుమిగూడి మహారాష్ట్ర నుంచి వస్తున్న లారీలను ఆపారు. డ్రైవర్లను కాగజ్‌గనర్ పేపర్‌మిల్లుకు రావద్దని డ్రైవర్లను దుర్భాషలాడుతూ ఇబ్బందికి గురి చేస్తు బెదించారు. దీంతో మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా బల్లార్షాకు చెందిన లారీడ్రైవర్ సృజన్‌లాల్‌యాదవ్ వాంకిడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మెరకు కాగజ్‌నగర్‌కు చెందిన లారీఓనర్లు వెన్న కిషర్, యూసుఫ్‌ఖాన్, మొహమ్మద్ షంషీర్ అలీ, ఆవుల రమేష్, దీకొండ శ్రీనివాస్, మొహమ్మద్‌గౌస్, శైబాష్‌ఖాన్, షేక్ గుల్ మొహమ్మద్, మొహమ్మద్ ఆరిఫ్, షేక్ సర్వర్‌పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు.

ఇద్దరికి 14 రోజుల రిమాండ్

తిర్యాణి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): అడవిపంది మృతికి కారకులైన ఇద్దరు వ్యక్తులకు సిర్పూర్‌కోర్టులో హాజరు పరిచి న్యాయాధికారి ఆదేశాల మేరకు 14రోజులపాటు రిమాండ్‌కు జిల్లాకేంద్రంలోని సబ్ జైలుకు తరలించినట్లు ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపినవివరాల ప్రకారం.. మండలంలోని గంభీరావుపేట గ్రామానికి చెందిన దుర్గంబానయ్య అనేవ్యక్తి గ్రామశివారులోని తన పంట పొలం చుట్టూ విద్యుత్ తీగలను అమర్చాడు. ఈ నేపథ్యంలో మంగళవారం అడవిపంది విద్యుత్ తీగలకు తాకి మృతి చెందింది. కాగా మృత్యువాత పడ్డ అడవిపందిని పంటపొలం నుంచి తీసుకెళ్తున్న మండలకేంద్రానికి చెందిన జల్లె సత్తయ్యను అదుపులోకి తీసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అడవుల సంరక్షణలో ఎలాంటి రాజీపడేది లేదన్నారు. ఆయన వెంట సెక్షన్ అధికారి శ్రీనివాస్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అనీల్‌కుమార్, బీట్ అధికారి మధుకర్ ఉన్నారు.

ముగ్గురి అరెస్టు

కాగజ్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం ఈసుగాం విలేజీనెంబరు5లో నాలుగురోజుల క్రితం జరిగిన దాడిజరిగిన కేసులో ముగ్గురు నిందితులను బుధవారం అరెస్టు చేసినట్టు డీఎస్పీ రామానుజన్, సీఐ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వారు వివరాలు వెల్లడించారు. ఈసుగాం విలేజీనెం.5లో దాడి జరిగిందని, ఈ దాడిలో నిందితులైన మనీష్ మాణిక్‌దాస్(27), డెబాశీష్ మండల్(27), బుద్దేశ్వర్ రాయ్(44)లను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్టు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు పుకార్లు చేసే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

కౌటాల, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం కిన్కి గ్రామంలో టీజీబీ ముత్తంపేటశాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆధార్ అనుసంధానం చేసుకుని వేలిముద్ర సహాయంతో లావాదేవీలు చేసుకోవచ్చన్నారు. అలాగే రుణాలు, ఫిక్సుడ్ డిపాజిట్, ఇన్సురెన్స్ తదితరాలపై కళాజాత బృందంతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఏ మహేష్, సీసీ విలాస్, తదితరులు పాల్గొన్నారు.

వీర్దండిలో పశువైద్య శిబిరం

కౌటాల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం వీర్దండి గ్రామంలో బుధవారం పశువైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఎఫ్ఎండీ వాక్సి నేషన్ చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది సందీప్, భిక్షపతి, శోభన్, సత్యనారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ వాల్‌పోస్టర్ల విడుదల

వాంకిడి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 7 నుంచి నిర్వహించే చెకుముకి టాలెంట్‌టెస్ట్ వాల్‌పోస్టర్లను బుధవారం మండలకేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ నవంబరు 7న మండలస్థాయిలో, 21న జిల్లాస్థాయి, 28న రాష్ట్రస్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు

చక్కటి ఆరోగ్యానికి 'నడక'

- నడకపై దృష్టిసారిస్తున్న పట్టణవాసులు
- ఉదయం, సాయంత్రం వాకింగ్


కాగజ్‌నగర్ ఎస్పీఎం క్రీడా మైదానంలో వాకింగ్ చేస్తున్న పట్టణ వాసులు

కాగజ్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): కొవిడ్ తర్వాత ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రీడామైదానం, ఫారెస్టు కార్యాలయం రోడ్డు, శిశుమందిర్ పాఠశాల గ్రౌండు, వినయ్ గార్డెన్ రోడ్డు ప్రతిరోజు వాకర్స్‌తో కళకళలాడుతున్నాయి. ఎంత బిజీగా ఉన్న ఉదయం పూట పట్టణవాసులు రెండు గంటల పాటు వాకింగ్ చేస్తున్నారు.

వాకింగ్‌తో ఉపయోగాలివే..:

వాకింగ్ వల్ల రక్తప్రసరణ మెరుగవటం, హృదయం బలపడటం, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అలాగే శరీరంలో కాలరీలు తగ్గి బరువు తగ్గుతారు. వాకింగ్‌తో మెదడు శక్తి పెరుగుతుంది. డిప్రెషన్, ఆందోళనవంటి సమస్యలు దరికి రావు. కండరాలు బలపడుతాయి. రోజు వారి వాకింగ్ చేయటంతో రాత్రి గాఢ నిద్ర వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.

నడకతో మెరుగైన ఆరోగ్యం..



నడకతో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. దినమంతా కూడా అలసట లేకుండా ఉంటుంది. గంటపాటు వాకింగ్ చేస్తే సరిపోతుంది. నేను పదిహేను ఏళ్ల నుంచి వాకింగ్ చేస్తున్నాను.

-ఎం సుభాష్, రిటైర్డ్ తహసీల్దార్, కాగజ్‌నగర్

శారీరక శ్రమ ఉండాలి..



ప్రతి వ్యక్తికి శారీరక శ్రమ అవసరం. వాకింగ్ చేయటం వల్ల కొంత శ్రమ పడినవారమవుతాం. వాకింగ్‌తోపాటు ఆహా ర నియమాలు పాటించాలి. అప్పుడే ఆరోగ్యం ఫిట్‌గా ఉం టుంది. నేను 15 సంవత్సరాల నుంచి వాకింగ్ చేస్తున్నాను.

-రెడ్డి గోపి, మెడికల్‌షాపు యాజమాని, కాగజ్‌నగర్

బీజేపీ బలపేతానికి కృషి చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్


సభ్యత్వం చేసిన వారిని సన్మానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

కాగజ్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతనికి అంతా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రంలో 40లక్షలకు చేరిందన్నారు. సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జీ మల్లారెడ్డి మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభించిందన్నారు. సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనకు ప్రజలు పట్టం కడుతున్నట్టు వివరించారు.

కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

ఆసిఫాబాద్‌రూరల్/పెంచికలపేట/కౌటాల/కెరమెరి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): త్వరలో చేపట్టే సమగ్రకుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్లు రోహిత్,పుష్పలత, దత్తుప్రసాద్,వెంకటేశ్వరరావు, ఎంపీడీవోలు శ్రీనివాస్, ప్రసాద్,అంజద్‌పాషా, ఆల్బర్ట్ అన్నారు. బుధవారంమండలకేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయం, రైతువేదికలో వారుసర్వేపై అవగాహన కల్పించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ, రెవెన్యూ, ఈజీఎస్, ఐసీడీఎస్, ఆశ, ఏఈవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వివరాలు, విద్యార్హత, ఆర్థిక స్తోమత సంబంధిత వివరాలు నమోదు చేయాలన్నారు. కులం,మతం, ఇతర విషయాలు గ్రామప్రజలనుంచి తగుడాక్యుమెంట్ ద్వారాసేకరించిసర్వేనుపకడ్బందీగా నిర్వహించాలన్నారు.


ఆసిఫాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రోహిత్

ఎస్పీఎం సమస్యను పరిష్కరించాలి


డీఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న ఎస్పీఎం కార్మికులు, ఉద్యోగులు

కాగజ్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ఎస్పీఎం సమస్యను వెంటనే పరిష్కరించాలని బుధవారం కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజంకు ఎస్పీఎం ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీఅసోసియేషన్ సభ్యులు సమ్మెకు దిగటంతో తమ భవిష్యత్తుపై ఆందోళననెలకొందని తెలిపారు. తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎస్సై మధుకర్

కౌటాల, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై మధుకర్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ పోస్టర్లను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి మంచిగా చదువుకోవాలని, గంజాయి, గుట్కా, సిగరేట్, డ్రగ్స్, మద్యం వంటి వాటి జోలికి పోకూడదని అన్నారు. ఒక వేళ మత్తుపదార్థాలు తీసుకున్నా లేదా అమ్మినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకిషన్‌రావు,శ్రీనివాస్‌నాయక్, రాజాం, రాందాస్, మోతిలాల్‌నాయక్, పాపయ్య, రాము, అంజనేయులు, రవీందర్, రాంబాబు, అధ్యాపకులు తస్లీమున్నీసాబేగం, రజిత, సమత, శ్రీవాణి, భాగ్యలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



జీఎం సంజీవరెడ్డి సేవలు మరువలేనివి


జీఎం దంపతులను సన్మానిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ జీఎంగా పనిచేసి రిటైర్‌అయిన బి సంజీవరెడ్డి సేవలు మరువలేనివని ఎస్వో టు జీఎం ఎన్ సత్యనారాయణ అన్నారు. సంజీవరెడ్డి-రాధాకుమారి దంపతులను జీఎం కాన్ఫరెన్స్‌హాలులో బుధవారం అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ, ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మికుల సంక్షేమంలో సంజీవరెడ్డి తనదైన ముద్రవేశారని కొనియాడారు. అలాగే సివిల్ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేసి రిటైర్ అయిన రవీందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) మురళీధర్, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, ఆనంద్ కుమార్, డిప్యూటీ సీఎంవో డాక్టర్ రమేష్‌బాబు, డీజీఎం(లా) శిరీషారెడ్డి, ఫారెస్ట్ అధికారి చంద్రమణి, తదితరులు పాల్గొన్నారు. ఆర్కే6గనిలో గోల్కొండ లక్ష్మీనారాయణను మేనేజర్ తిరుపతి, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె సురేందర్‌రెడ్డి సన్మానించారు. సంక్షేమాధికారి సురేందర్, రక్షణాధికారి శ్రీనివాస్, పిట్ కార్యదర్శి సదానందం, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టెం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. ఆర్కే న్యూటెక్‌లో మోదునూరి శంకరయ్యను సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, తదితరులు సన్మానించారు. ఎస్ఆర్‌పీ 1 గనిలో వెంకటరెడ్డి, రాములను మేనేజర్ విజయ్ కుమార్ సత్కరించారు. సంక్షేమాధికారి సాధన్, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల కోసం మరిన్ని వసతులు..

సింగరేణిసంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగుల కోసం మరిన్ని వసతులు కల్పిస్తున్నామని ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై పార్క్, రూఫ్ గార్డెన్, ఆధునీకరించిన భద్రతా విభాగం చెక్‌పోస్టు, ఎస్టేట్ విభాగాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులకు అనేక వసతులు సమకూరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, ఎస్వోటు జీఎం ఎన్ సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) మురళీధర్, పీవోలు శ్రీనివాస్, ఏవీరెడ్డి, ఏజెంట్ శ్రీధర్, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, ఆనంద్ కుమార్, ఫారెస్ట్ అధికారి చంద్రమణి, తదితరులు పాల్గొన్నారు.

పారామెడికల్ సిబ్బందికి ప్లేడేలు, పీహెచ్‌డీలు ఇవ్వాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): సింగరేణి పారామెడికల్ సిబ్బందికి ప్లేడేలు, పీహెచ్‌డీలు ఇవ్వాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లేడేలు, పీహెచ్‌డీల విషయంలో యాజమాన్యం జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలన్నారు. పాత పద్ధతిని కొనసాగించాలన్నారు. కరోనా సమయంలో అనేక మందిని కాపాడిన వారికి అన్యాయం చేయడం సరికాదని పేర్కొన్నారు. పారా మెడికల్ సిబ్బందికి న్యాయం చేయనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి రాగం రాజేందర్, నాయకులు శ్రీకాంత్, పురుషోత్తమాచారి, కమలాకర్, స్వామి, తిరుపతి, ఓదెలు, రాజ్‌కుమార్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

పదోన్నతితో వేతనాల పెరుగుదల


కార్మికులకు జనరల్ మజ్దూర్ ప్రమోషన్ పత్రాలు అందిస్తున్న అధికారులు

మందమర్రిటౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో ఆయావృత్తులకు సంబంధించి యాక్టింగ్ చేసిన వారికి పదోన్నతులు లభిస్తే ప్రతినెల వేతన పెరుగుదల ఉంటుందని కేకే5 గని మేనేజర్ ప్రవీణ్ తెలిపారు. బుధవారం గనిపై కార్మికులకు జనరల్ మజ్దూర్ ప్రమోషన్ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. 1వ కేటగిరి నుంచి 7వ కేటగిరి వరకు పనిచేసే వారికి యాక్టింగ్‌లు ఉంటే ప్రమోషన్‌లు ఇస్తామన్నారు. గనిలో ఇటీవల యాక్టింగ్ చేసిన వారికి ప్రమోషన్‌లు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సంక్షేమాధికారి మాస్కుల కార్తీక్, అసిస్టెంట్ మేనేజర్ యశ్వంత్, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, మేకల సంతు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగాలు

మందమర్రిటౌన్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన చరిత్ర తమయూనియన్‌దేనని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం యూనియన్ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏఐటీయూసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసంకృషి చేస్తున్నాము కాబట్టే తమను గుర్తింపుసంఘంగా ఎన్నుకున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు బీమనాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్, బానయ్య, తిరుపతి, సంపత్, సంతు తదితరులు పాల్గొన్నారు. ఏరియాలోని కేకే5 గని వద్ద ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్, సంతు,సంపత్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

రామకృష్ణాపూర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆర్కే సీహెచ్‌పీలో సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీజెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టింది తమయూనియన్ అన్నారు. ఏఐటీయూసీ ఎప్పటికి కార్మికుల పక్షాన ఉండి హక్కుల కోసం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఏరియా వైస్‌ప్రెసిడెంట్ లింగయ్య, ఆర్కే ఓసీ పిట్ సెక్రెటరీ రామకృష్ణ, సీహెచ్‌పీ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ వేణుగోపాల్, కమిటిమెంబర్లు కృష్ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

రెబ్బెన, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో బుధవారం పదవీవిరమణ పొందుతున్న సింగరేణి ఉద్యోగి షేక్ హైమద్‌ను ఏఐటీయూసీ ఖైరిగూడ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శేషు, దేవరకొండ దివాకర్, సహాయ కార్యదర్శి మాలఓదెలు, నాయకులు పాల్గొన్నారు.

పతకాలు సాధించే కార్మిక క్రీడాకారులకు చేయూత


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏఐటీయూసీ నాయకులు

మందమర్రిటౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పతకాలు సాధించే క్రీడాకారులకు యాజమాన్యం చేయూతనిస్తుందని, దీనికి గుర్తింపుసంఘంగా తమ సహకారం ఉంటుందని ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, స్టోర్ ఇన్‌చార్జీ పైడీశ్వర్ పేర్కొన్నారు. బుధవారం సింగరేణి పాఠశాలలో బెల్లంపల్లి, మందమర్రి నియర్‌బై ఏరియా హాకీ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వారు మాట్లాడుతూ సింగరేణిలో యువకార్మికులు అధికంగా ఉన్నారని తెలిపారు. కోలిండియా పోటీల్లో యువ కార్మికులు పతకాల పంట పండించాలన్నారు. క్రీడలకు సంబంధించి మెరుగైన సౌకర్యాలను యాజమాన్యం కల్పిస్తుందన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి మాస్కుల కార్తీక్, ఏఐటీయూసీ నాయకులు సుదర్శన్, కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ అశోక్, క్రీడాకారులు బానయ్య, శివకృష్ణ, జనరల్ కెప్టెన్‌లు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

కళాశాలలో క్విజ్ పోటీలు

చెన్నూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థి సదస్సు క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ పట్వర్ధన్ పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపన్యాసకుడు సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించాలి

భీమారం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రోడ్లు, డ్రైనేజీల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మండల కేంద్రానికి చెందిన మరో వర్గం కాంగ్రెస్ నాయకులు దుర్గం రాజు, బానోత్ విజయ్ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తికి వినతి పత్రం అందించారు. మండల కేంద్రంలో రోడ్లు, డ్రైనేజీల కోసం కాంగ్రెస్ నాయకులు అనుమతి ఒక దగ్గర తీసుకుని మరో చోట పనులు నిర్వహిస్తున్నారని, వివరించారు. కార్యదర్శి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తామని తెలిపారు.

రెజ్లింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

జన్నారం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ మంగళవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 మంచిర్యాల జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో జన్నారంలోని స్లేట్ పాఠశాల విద్యార్థి హర్షిత్‌సాయి ప్రతిభ కనబర్చి ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవార పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపాల్ శిరిన్‌ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్, నగేష్, జోష్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

గర్మిళ్ల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏ రాంబాబ్‌ను బుధవారం సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేన్ సభ్యులు మంచిర్యాలలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సుబాష్‌చంద్రబోస్ చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరపు జగన్, ఎస్ ఆర్‌ఏ అధ్యక్షుడు , న్యాయవాది రాజలింగు మోతె, సీనియర్ న్యాయవాదులు ఎండీ సందాని, మురళీకృష్ణ, కనకయ్య, జూనియర్ న్యాయవాదులు రవికుమార్, శ్రీలత, సభ్యులు సురేందర్, వెంకట్, రమేశ్ పాల్గొన్నారు.



పెంచికలపేట రేంజ్‌లోని పొడుగు ముక్కు రాబందుల ఆవాస ప్రాంతం పాలరావుగుట్ట

రాజేష్ కన్ని, ఫారెస్ట్ వైల్డ్ లైఫ్ ఫొటో గ్రాఫర్

పక్షులను చూసేద్దాం..

- వివిధ ప్రాంతాల నుంచి వలస వస్తున్న పిచ్చుకలు
- పెంచికలపేట రేంజ్ పరిధిలో సుమారు 300 రకాలు గుర్తింపు

పెంచికలపేట, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): పెంచికలపేట రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతం ఎన్నో వింతలు, విశేషాలకు పుట్టినిల్లుగా చెబుతారు. జాతీయ జంతువు అయిన పెద్దపులి నుంచి మొదలుకొని అరుదైన వన్య ప్రాణులు, దశాబ్దాల చరిత్ర కలిగిన వృక్ష శిలాజాలు, పొడుగు ముక్కు రాంబదుల ఆవాసం పాలరాపు గుట్ట, ప్రాణహిత-పెద్దవాగు సంగమ ప్రాంతం, సిద్దేశ్వర గృహలు, జాలువారే జలపాతాలు, పచ్చని కొండల నునుపులు, దట్టమైన అటవీ అందాలు, వీటికి తోడు సుమారు 300 రకాల పక్షులు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ అటవీ ప్రాంతం ప్రకృతి ప్రేమికులను అలరిస్తోంది.

పలు రకాల పక్షులు..

ఈ అటవీ ప్రాంతంలో సుమారు 300 రకాల పక్షులు ఉన్నట్లుగా అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఎక్కువగా గోల్డెన్, ఒరియల్, సిల్వర్ బిడ్ మునియస్, మైగ్రేషన్, నార్త్ అండ్ పింటెల్, బార్ హెడ్డెడ్‌గుల్స్, గ్రే లాగ్ గుస్, ఉరేషన్ స్పూన్ బిల్లు, పెంటెడె స్టార్క్, హల్లి నెక్కేడ్ స్టార్క్, మల్బర్ విజిలింగ్ క్రాష్, కృష్టెడ్ ఒంటింగ్, హెల్లో పెట్టెడ్, గ్రీన్ ఫిజియన్, హిండియన్ పరడైజ్ పై క్లచర్, పంటెల్ మొదలగు పక్షి జాతుల కిలకిల రావాలతో అటవీ ప్రాంతం చుక్కలతో అలంకరించి ప్రకృతిని ఒడిలో నింపుకున్నట్లు కనువిందు చేస్తుంది. అంతరించి పోతున్న విహంగాలు, పొడుగు ముక్కు రాబందుల ఉనికి సైతం ఇక్కడ కనిపించడం విశేషం. ప్రతి శీతాకాలం సమయంలో హిమాలయాల నుంచి హిమాలయన్ గ్రిఫెన్ ఇక్కడకు వలస వచ్చి వెళ్లడం మరో విశేషం.

రాష్ట్రంలో మొట్ట మొదటి బర్డ్ వాక్ ఫెస్టివల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ ఆధ్వర్యంలో 2019 డిసెంబరులో రాష్ట్రంలోనే మొట్ట మొదటి బర్డ్ వాక్ ఫెస్టివల్(పక్షుల పండగ) పెంచికలపేట రేంజ్ పరిధిలో అప్పటి రాష్ట్ర పీసీసీఎఫ్ శోభ ప్రారంభించారు. ఈ ఫెస్టివల్లో రాష్ట్రం నలుమూలల నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ప్రోత్సాహికులు, ప్రకృతి ప్రేమికులు సుమారు 200 మంది పాల్గొన్నారు. అంతరించి పోతున్న విహంగాల ఉనికి సైతం ఇక్కడికి అడవిలో కనిపించడం విశేషం. మొట్టమొదటి బర్డ్ వాక్ ఫెస్టివల్ ఇక్కడ నిర్వహించడం విశేషం.

పలు రకాల పక్షుల చిత్రాలు తీశాం..

తొమ్మిదేళ్లుగా వైల్డ్ లైఫ్ ఫొటో గ్రాఫర్‌గా పలు రకాల పక్షుల చిత్రాలు తీశాం. అడవిలో జంతువుల, పక్షుల చిత్రాలను కెమెరాలలో బంధిస్తున్న. తొమ్మిదేళ్లలో సుమారు 208 రకాల పక్షులను గుర్తించాం అటవీ ప్రాంతంలో కదులుతున్న పులి చిత్రాన్ని సైతం కెమెరాలో బంధించాను. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫొటోలు తీస్తుంటాను.

-రాజేష్ కాన్ని, ఫారెస్ట్ వైల్డ్ లైఫ్ ఫోటో గ్రాఫర్



పెంచికలపేట రేంజ్‌లో వివిధ రకాల పక్షులు

గిరిజనుల ప్రత్యేక పూజలు



పద్మల్‌పూరీ కాకో అమ్మవారిని దర్శించుకుంటున్న గిరిజనులు

దండేపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దండారి ఉత్సవాల్లో భాగంగా దండేపల్లి మండలం గుడిరేవులో పద్మల్‌పూరీ కాకో దేవాలయంలో గుస్సాడి గిరిజన జాతర సందర్భంగా గిరిజనులు కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. దీపావళి పండుగతో దండారీ ఉత్సవాలు ముగిస్తుండడంతో బుధవారం గిరిజనులు కుటుంబ సమేతంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల నుంచిగాక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు ప్రత్యేక వాహనాల్లో కాకో ఆలయానికి చేరుకున్నారు. మందుగా గుస్సాడి వేషధారణలతో డప్పుచప్పులతో నృత్యాల మధ్య గోదావరి తీరంకు చెరుకుని పుణ్యస్నానం ఆచరించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి గంగజలంతో దేవాలయానికి చెరుకుని కాకో అమ్మవారిని దర్శించుకుని గిరిజన సంప్రదాయబద్ధంగా దండారీ ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. గిరిజన మహిళలు ప్రత్యేక పిండి పదార్థాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో గిరిజనులు రేల రేల పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ కుమార్‌దీపక్



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బుధవారం మున్సిపల్ రీసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు, మున్సిపల్ ఏతఃవేలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా గణాంక అధికారి సత్యం, ముఖ్య ప్రనాలిక అధికారి మహ్మద్ ఖాసీంలతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్యుమరేటర్లను, సూపర్ వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ బ్లాక్‌లను కేటాయించి ఒక బ్లాక్ కింద 150 నుంచి 175 కుటుంబాలు కేటాయించి వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షించేందుకు ఒక సూపర్ వైజర్‌ను నియమించడం జరుగుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో రోజువారీ పురోగతిని అదే రోజు సాయంత్రం 6 గంటల లోపు ప్రణాళిక శాఖకు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అదికారులు పాల్గొన్నారు.

తాండూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన శిక్షన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుక్రవారం నుంచి సర్వేను నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కోసం ఎన్యుమరేటర్లకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ మాట్లాడుతూ 150 నుంచి 180 గృహాలకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించామని చెప్పారు. ప్రతి ఇంటిని సర్వే చేసి కుటుంబీకుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో సప్దర్ ఆలీ, సూపరింటెండెంట్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో వంట పని

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్ పక్కన గల కాసిపేట ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థుల చేత ఉపాధ్యాయులు వంట పని చేయించిన సంఘటన వెలుగు చూసింది. విద్యార్థులు వంట రూమ్‌లో చపాతీలు చేస్తున్న వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లీవులో ఉండగా ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ ఉన్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రామగుండం సీపీ ఎం శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 30 (ఆంధ్రజ్యోతి): కమిషనరేట్ పరిధిలో నమోదయ్యే అసహజ మరణాలు, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ అన్నారు. బుధవారం కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐ, పోలీస్ ఎస్‌హెచ్‌ఓ అధికారులతో జూమ్ మీటింగ్‌ను నిర్వహించారు. యూఐ కేసులు, గ్రేవ్ యూఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసులు, పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్యాప్తులో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్‌ను వేగవంతం చేసి కోర్టులో చార్జిషీట్‌ను దాఖలు చేయాలని సూచించారు. త్రీ లేయర్ పద్ధతి ద్వారా ఎన్‌బీడబ్ల్యూ ఎగ్జిక్యూట్ చేయాలని, కమిషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్రా పరిధిలో, మూడవ లేయర్‌లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్‌బిడబ్లూను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సీపీ సూచించారు. గంజాయి, పేకాట, పీడీఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాన్నారు. సమావేశంలో పెద్దపల్లి డీసీపీ చేతన, డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు పాల్గొన్నారు.

పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా పనిచేయాలి

హాజీపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): క్రమ శిక్షణతో విదులు నిర్వహిస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా పనిచేయాలని రామగుండం సీపీ శ్రీనివాస్ సూచించారు. బుధవారం గుటపేట 13వ బెటాలియన్‌లో బెటాలియన్ కమాండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన దర్బార్‌కు సీపీ హాజరై సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వారి కుటుంబీకులు పలు రకాల ఇబ్బందులను తెలుపగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని సీపీ అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఉన్నత అధికారులు సిబ్బంది కోసం చాలా రకాల సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. యూనిఫాం సర్వీసులో ఉండి నిరసనలు చేయవద్దని, క్రమ శిక్షణ కలిగిన పోలీసు శాఖలో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమించవద్దన్నారు. గతంలో లాగానే టీజీఎస్పీ పోలీసు సిబ్బంది విధి విధానాలను అమలు జరిగినట్లుగానే తెలంగాణలోను ప్రస్తుతం కొనసాగుతున్నాయన్నారు. సమస్యలుంటే దర్బార్ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పోలీసు శాఖకు మచ్చ తెచ్చేలా వ్యవహరించకూడదని సూచించారు.,



మాట్లాడుతున్న రామగుండం సీపీ ఎం శ్రీనివాస్

మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

బెల్లంపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లిలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌కు దివంగత మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీపీఐ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్యలు కోరారు.. బుధవారం బెల్లంపల్లి ఏసీపీ, ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్‌లకు వినతి పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ గుండా మల్లేష్ నాలుగు సార్లు సీపీఐ ఎమ్మెల్యేగా ఎన్నికై బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన కృషి వల్లనే బెల్లంపల్లికి పాలిటెక్నిక్ కళాశాల, బస్టాండ్,ప్రభుత్వ పాఠశాలలకు భవన నిర్మాణాలు, ప్రహరీ గోడలు వచ్చాయన్నారు. అలాంటి మహనీయుడు గుండా మల్లేష్ పేరు కాకుండా మార్కెట్‌కు సంబంధం లేని కాకా వెంకటస్వామి పేరును ప్రతి పాదిస్తూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించడాన్ని ఖండిస్తున్నా మన్నారు. మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టాలని కోరారు. లేనిపక్షంలో రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాణిక్యం, లక్ష్మీనారాయణ, రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన చైర్మన్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ముఖరాం చౌరస్తాలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను, నూతన అండర్‌బ్రిడ్జిలో ఏర్పాటు చేసిన సెంటర్ లైట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు రావుల ఉప్పలయ్య, నల్ల మహేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధుల నుంచి సెంటర్ లైటింగ్‌కు రూ.11 లక్షలు, హైమాస్ట్ లైట్లకు రూ.5లక్షలను వెచ్చించి ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కార్తీక మాసం.. ఆధ్యాత్మికం

- ముస్తాబవుతున్న ఆలయాలు
- 2 నుంచి కార్తీక మాసం ప్రారంభం
- 15న కార్తీకపౌర్ణమి

నస్పూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం మొదలు కావడంతో ఆలయాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్నాయి. 2వ తేదీ కార్తీక శుద్ధ పాడ్యమి శనివారం నుంచి కార్తీక మాసం ప్రారంభం అవుతుంది. నవంబరు 2 నుంచి డిసెంబరు 1 వరకు కార్తీకమాసం ఉంటుంది. కార్తీక మాసంలో పుణ్య నదిస్నానాలు ఆచరించడం ఆనవాయితీ. నవంబరు 4, 11, 18, 25 కార్తీక సోమవారాలు, 5వ తేదీన నాగుల చవితి, 12న మతత్రయ ఏకాదశి, 13న క్షీరాబ్ది ద్వాదశి, 14న వైకుంఠ చతుర్థశి, 15న కార్తీక పౌర్ణమి పర్వదినాలున్నాయి.

● ఆలయాలకు కార్తీక శోభ

మంచిర్యాల జిల్లాలో శనివారం నుంచి కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాలకు కార్తీకశోభ, ఉదయమే భక్తుల సందడితో ఆలయాలకు కొత్త శోభను తెస్తుంది. కార్తీక మాసం సందర్భంగా ఆయా ఆలయాలను నిర్వహకులు వివిధ అలంకరణలతో ముస్తాబు చేశారు. శ్రీ మహా విష్ణువును తులసి దళాలతో కార్తీక మాసంలో పూజిస్తే ముక్తిదాయకమని, సకల శుభాలు కలుగుతాయన భక్తులు నమ్ముతారు. శివాలయంలో లింగార్చన, బిల్వార్చన అభిషేకాలు తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఈ మాసంలో విశేష ఫలితానిస్తాయని పండితులు చెబుతున్నారు. ఉభయసంధ్యాలలో గృహంలో, పూజ మందిరంలోనూ, తులసి సన్నిధిలో నూ, ఆలయాల్లోనూ దీపారాధన చేయడం ద్వారా ఇహపర సౌఖ్యాలను లభిస్తాయని భక్తులు విశ్వాసం. కార్తీక దీపాదానందు ఆవు నెయ్యి ఉత్తమం, మంచి నూనె, ఏకాదశి అత్యంత విశేషమైనది. సోమవారాల్లో లక్ష తులసి దళాలు, బిల్వపత్రాలు, మారేడు దళాలతో శివ పూజా చేసిన భక్తులకు మహాత్తర శక్తి కలుగుతుందని భావిస్తారు. కార్తీక పౌర్ణమి కోటలో తులసి మొక్కతో పాటు ఉసిరి కొమ్మ, కాయలతో పెట్టి తులసి చెట్టు ప్రక్కన రాధాకృష్ణుడి విగ్రహాన్ని పెట్టి యువతులు పూజిస్తే కోరుకున్న వరుడు వస్తడని నమ్మకంతో పూజలను నిర్వహిస్తారు.



● ఇష్టమైన పూలతో..

మహా శివుడికి కార్తీక మాసంలో ఆయనకు ఇష్టమైన పూలతో పూజలు చేస్తే పరమేశ్వరుడి అనుగ్రహం లభిస్తుంది. సృష్టిలో 11 రకాల పూలను మహాశివుడు ఇష్టపడుతాడని పురాణాలు చెబుతున్నాయి. వర్తమాన రుతువుల్లో పుష్పించిన పూలతో పూజలు చేస్తే అన్ని రకాల మంచి ఫలితాలను పొందవచ్చు. శంకరుడికి అన్ని మాసాల్లో ప్రీతికరమైన కార్తీక మాసంలో వివిధ రకాల పూలతో పూజిస్తే శుభ ఫలితాలను, శివానుగ్రహాన్ని పొందవచ్చు. సంపదను కోరే వారు కమలం, శతపత్రం, శంఖ పుష్పములతో శివుడిని పూజించాలి. మోక్షం కోరేవారు దర్భలతో, శమీపత్రాలతో, దీర్ఘాయువు కోరే వారు దూర్వారముతో, సంతానంకోసం, సుపుత్రుడు జననం కొరకు ఉమ్మెత పూలు ఎర్ర కాడలు ఉన్నది శ్రేష్టం. భోగభాగ్యాల మోక్ష కోసం తులసి దళాలతో, ఎర్ర జిల్లెడు, శ్వేత కమలాలతో పూజించాలి. ధర్మానికి ద్రోహులైన శత్రు నాశనం కోసం జపాకుసుమాల (ఎర్ర గులాబీలు)తో, రోగ నివారణకు కరవీర (గన్నెరు)తో, వాహన కోరిక నెరవేర్చుకునేందుకు జాజిపూలతో, శుభ లక్షణ సంపన్న మైన భార్య కొరకు మల్లెలతో, సుఖ సంపదలకు పారిజాత పుష్పాలతో, విష్ణు భగవానుని ప్రసన్న కోసం అవిసె పూలు సమర్పించవచ్చు.

● శివకేశవులకు..

శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం ఇది. ఈ మాసంలో ఆయా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్ష భిల్వాచార్చనలు, రుద్రపూజలతో పాటు ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వాహకులు చేపడుతారు. కార్తీకం మాసంలో గృహిణులు, యువతులు ఉదయమే స్నానం ఆచరించి తులసి కోట వద్ద దీపారాధన చేసి గౌరిదేవిని పూజిస్తే ఈశ్వరానుగ్రహంతో పాటు సౌభాగ్యాన్ని సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు చెబుతున్నారు. కార్తీక మాసం ఆధ్యాత్మికత నెలకొనగా జన్మ జన్మ పాపాలను హరించి అనంతమైన పుణ్య ఫలాలను ప్రసాదించే కార్తీక మాసమని భక్తులు భావిస్తారు. కార్తీక మాసంలో నిత్యం స్నాన, దాన, జపాలు, పూజ లు, వన భోజనాలు, దీపాలు చేయాల్సిన పూజా కార్యక్రమాలు. ఆలయాల వద్ద, తులసి కోట దగ్గర ఉసిరికాయల మీద దీపాలను వెలిగిస్తారు. భక్తి శ్రద్దలతో పూజలను నిర్వహించిన అనంతరం ఆయా ఆలయాలల్లోని పూజారులకు దీపదానం చేస్తారు.

భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలి



కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేయాలి. ఉదయమే ఆలయాలకు వెళ్ళి దైవదర్శనం చేసుకోవాలి. ఉసిరి చెట్టుకింద సామూహిక భోజ నాలు చేయడం, ఆలయాల్లో దీపాలు, వెలిగించడం, దీపదా నాలు, శివనామస్మరణలు చేయాలి. కార్తీక మాసంలో నెల రోజులు ఆధ్యాత్మిక వాతావరణం ఉంటుంది.

- గంగారపు వంశీకృష్ణ శర్మ- పూజారి, నస్పూర్ కాలనీ

అమరవీరుల స్మారక సభలను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అమరవీరుల స్మారక సభలను జిల్లా కేంద్రంలో ఒకటో తేదీ నుంచి 9 వరకు నిర్వహించనున్నామని, వీటిని విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్ అన్నారు. బుధవారం మంచి ర్యాలలోని మార్క్స్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం అనేక మంది ప్రాణత్యాగాలను చేశారని వారిని స్మరిస్తూ నవంబరు 1 నుంచి 9 వరకు సభలు, సమావేశాలు నిర్వహించనున్నామని చెప్పారు. సమావేశాల్లో భవిష్యత్ కార్యచరణను రూపొందించనున్నామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావే శంలో నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, అందె మంగ, శ్రీ కాంత్, జాఫర్, ప్రభాకర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

కోటపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన బండి శారద బుధవారం 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. శారదకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో భర్త రవి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో తరలిస్తుండగా నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో అధికారుల సూచనల మేరకు ఈఎంటీ శహబాజ్ నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల జన్మించింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో కోటపల్లిలోని ఆరోగ్య కేంద్రానికి తరలిం చారు. ఈఎంటీ శహబాజ్, పైలెట్ ఫరీద్ లను ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, మంచిర్యాల కార్య నిర్వహణ అధికారి సంపత్‌లు అభినందించారు.

అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణిచివేయాలి


రిసెప్షన్ వద్ద వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీపీ శ్రీనివాస్

భీమారం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అరాచక శక్తల ను ఉక్కుపాదంతో అణిచివే యాలని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం సాయంత్రం భీమారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేష న్‌ను ఆకస్మికంగా తనిఖీ చే శారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారి పనితీరు ఎలా ఉందని ఎస్‌ఐని అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్య తెలుసుకుని న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉందని ఎస్‌ఐ శ్వేత సీపీ దృష్టికి తీసు కువెళ్లగా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ వేణు చందర్, ఎస్‌ఐ శ్వేత, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి

జైపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టను న్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలని జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి గణపతి అన్నారు. బుధవారం ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు.

టీఎస్‌జీహెచ్ఎంఏ కమిటీ

హాజీపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన టీఎస్‌జీహెచ్ఎంఏ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షుడిగా జి. హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ రమేష్, ట్రెజరర్‌గా స్వర్ణ, సంజీవ్, స్టేట్ కౌన్సిలర్‌గా సునంద ఎన్నికయ్యారు.

ప్రతిష్టాత్మకంగా బీసీ కుల గణన


ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామిని కలిసిన బీసీ నాయకులు

మందమర్రిటౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ కుల గణన చేపట్టడం సాహసోపేత నిర్ణయమని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ వద్ద యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్, ఇతర బీసీ సంఘాల నాయకులు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి ని కలిశారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ కుల గణనకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. బీసీ సంఘాలన్నీ కుల గణన సక్రమంగా జరిగేలా అందరు సహకరించాలని కోరారు. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎల్లావేళలా పాటుపడుతుందని తెలిపారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు


సీఎంను సన్మానిస్తున్న ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు కలిశారు. హైదరాబాద్‌లో బుధవారం సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.

టచ్ ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు మెరుగైన చికిత్స


రోగితో టచ్ ఆసుపత్రి వైద్యులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలోని టచ్ ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు యాంజియోప్లాస్టి ద్వారా మెరుగైన చికిత్స అందిస్తున్నామని ప్రముఖ కార్డియా లజిస్టు డాక్టర్ రాజేష్ బుర్‌కుండే అన్నారు. ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గొడిసెల ప్రశాంత్‌కు విజయ వంతంగా యాంజియోప్లాస్టి చికిత్స అందిం చామని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి చైర్మన్ మాటేటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు , ఆసుపత్రి యాజమానులు డాక్టర్ రాజేష్, మాటేటి శ్రీనివాస్, జాన్‌కర్‌రెడ్డి, చంద్రశేఖర్, రాజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

● జైపూర్: కుందారం గ్రామంలోని ముదాం సత్తయ్య ఇంట్లోకి బుధవారం నాగుపాము వచ్చింది. స్నానాల గదిపై నిల్వ ఉంచిన పాత సామగ్రిలోకి దూరి ఉండగా సత్తయ్య పామును గమనించి స్నేక్ క్యాచర్ జిట్టవేణి నాగ రాజుకు సమాచారం ఇవ్వడంతో పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టాడు.

● జన్నారం: నేత కాని కులస్తులకు రిజర్వేషన్ వర్గీకరణలో భాగంగా డీ గ్రూప్‌లో చేర్చి 5 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కోరుతూ టీఎస్ఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత బుధవారం ఏకసభ్య కమిషన్ రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ షమీం అత్తర్‌కు నివేదిక అందించారు

● గర్మిళ్ల: టీజీఎస్‌పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదా రులకు మరింత మెరుగైన సేవలందించేందుకు టోల్‌ఫ్రీ సేవలను విస్తృత పరిచామని మంచిర్యాల సర్కిల్ విద్యుత్ సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

● దండేపల్లి: దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దేవస్థానంలో 25 ఏళ్లుగా పరిచారకులుగా విధులు నిర్వర్తించిన ఎస్పీ సురేందర్‌స్వామి ఆలయ అర్చకులుగా పదోన్నతి కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

● మందమర్రిటౌన్: పట్టణంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలను మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. లైసెన్స్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దుకాణ దారులు నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలుంటాయన్నారు.

● కోటపల్లి: డీఎల్‌పీవో తమను అవమానించారంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంపీడీవో సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు.

● మందమర్రిరూరల్: మండలంలోని పొన్నారం గ్రామంలో మంగళవారం రాత్రి భక్తాంజనేయ స్వామి ఆలయంలో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్యలో ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే దీపోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని దీపోత్సవం నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.

● రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ పట్టణం భగత్‌సింగ్ నగర్ కాలనీకి చెందిన దుర్గా వరుణ్ గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా రామకృష్ణాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నూనె శ్రీనివాస్ సంఘ ఆధ్వ ర్యంలో 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబీకులకు అందజేశారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

గర్మిళ్ల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేయాలనుకున్న రూ. 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని నిలిపివేయడాన్ని హర్షిస్తూ బుధవారం మంచిర్యాలలోని ఐబీ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఏనాడు చార్జీలు పెంచని బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే రూ. 18,500 కోట్ల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. దీంతో ప్రతిపక్షంగా బీఆర్ఎస్ దీన్ని వ్యతిరేకించిందన్నారు. పబ్లిక్ హియరింగ్‌లో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఒప్పించగలిగారన్నారు. కార్యక్రమంలో లక్షెట్టిపేటమున్సిపల్ చైర్మన్ నల్మాను కాంతయ్య, మంచిర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాన్ని మోపేందుకు చేసిన ప్రయత్నాన్ని బీఆర్ఎస్ అడ్డుకున్న నేపథ్యంలో బుధవారం చెన్నూరు పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద బాణాసంచా పేల్చి మిఠాయిలను పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.